UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ–520002
ఇ–మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763
Shaik Sabjee 9440016343
P. Babu Reddy 9490300650

ప్రచురణార్థం

తేది: 25.02.2020

# భారత ప్రజాస్వామ్య మనుగడ తీవ్రమైన సంక్షోభంలోకి నెట్ట బడుతుంది

**– జెఎన్‌యు ప్రొ॥ ప్రభాత్ పట్నాయక్**

న్యూఢిల్లీలోని గాంధీ పేస్ ఫౌండేషన్ ఆడిటోరియంనందు ఫిబ్రవరి 25వ తేదీన జాయింట్ ఫోరమ్ ఫర్ మూవ్‌మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో "సేవ్ ఎడ్యుకేషన్ సెల్ కానిస్టిట్యూషన్" అనే అంశంపై జరిగిన జాతీయస్థాయి కన్వెన్షన్‌నందు ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి, ఎస్‌టిఎఫ్ జాతీయ కార్యదర్శి అరుణకుమారి పాల్గొన్నట్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

జాయింట్ ఫోరమ్ ఫర్ మూవ్‌మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్శిటీ, కాలేజీ టీచర్ ఆర్గనైజేషన్ ఢిల్లీ యూనివర్శిటీ, టీచర్స్ అసోసియేషన్, ఎస్‌టిఎఫ్ఐ, ఎఫ్ఇడిసియు, ఏఐఎఫ్ఎసిటిఓ భాగస్వాములుగా జాతీయస్థాయిగా ఏర్పడిందన్నారు.

కన్వేషన్‌లో జెఎన్‌యు ప్రొఫెసర్ ప్రభాతి పట్నాయక్ మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన భారత ప్రజాస్వామ్య మనుగడ తీవ్రమైన సంక్షోభంలోకి నెట్ట బడుతుందన్నారు. విద్యాలయాలలో, యూనివర్శిటీలలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటూ మత ప్రాతిపదికన విద్యార్థుల మధ్య చీలికలు తీసుకురావడం దేశ ఐక్యతకు భంగం కలిగిస్తుందన్నారు. భారత రాజ్యాంగం పేర్కొన్న విధంగా దేశాన్ని సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర సాధన దిశగా విద్యారంగంలో శాస్త్రీయ ఆలోచనా విధానం, సమానత్వం, జాతీయ సమైక్యత విలువలు పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉండాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం ఉన్నత విద్యను ప్రైవేటీకరించే దిశగా సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ కోర్సులతో అటానమస్ యూనివర్శిటీ, మార్కెట్ శక్తులకు ఊతమిచ్చే విధంగా వుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి ముస్లిం, గిరిజన వర్గాలు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం వుందన్నారు.

ఉన్నత విద్య అన్ని వర్గాలకు అందించే విధంగా ఎన్ఇపి ని సవరించి విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణను అరికట్టించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్శిటీల్లో వున్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు.

PTO

ప్రొఫెసర్ పూనవ్ భాత్ర మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి ఉపాధ్యాయుల విద్య శిక్షణకు ప్రాధాన్యతినిస్తూ ఎన్‌సిటిఇ ని బలోపేతం చేయాలన్నారు. పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యారంగంపై అధిపత్యం మొత్తం రాష్ట్రీయ శిక్షా అయోగ్‌కి అప్పగించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాల విద్యలో ప్రీప్రైమరీ నుండి యూనివర్శిటీ విద్య వరకు శాస్త్రీయ దృక్పథంతో విలువలు పెంపొందించే విద్యను అందించే బాధ్యతలను ప్రభుత్వాలపై ఉందన్నారు.

కన్వెన్షన్ నూతన జాతీయ విద్యా విధానం కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకుని ప్రీప్రైమరీ నుండి 12వ తరగతి వరకు మాతృభాషలోనే బోధన ఉచిత నిర్బంధ విద్యా బోధనను అందించే విధంగా కామన్ స్కూల్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాల విద్యావ్యవస్థను దేశ వ్యాప్తంగా బలోపేతం చేయాలి.

ప్రభుత్వ పథకాల ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్న ప్రజల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని అలహాబద్ హైకోర్టు 2015లో ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగా అమలు చేయాలి.

యూనివర్శిటీలలో పెంచిన ట్యూషన్, మెస్ ఫీజులను ఉపసంహరించుకోవాలి. సెల్ఫ్ ఫైనాన్సర్ కోర్సులు రద్దు చేయాలి. విద్యలో కేంద్రీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలి.

పై డిమాండ్ల సాధనకోసం మార్చి 19వ తేదీన జరిగే 'ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుండి విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు,అధ్యాపకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది.

ఇట్లు
భవదీయులు

**(షేక్ సాబ్జీ)**
అధ్యక్షులు

**(పి.బాబురెడ్డి)**
ప్రధానకార్యదర్శి